నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 20, ఏప్రిల్ 2024
పేజీలు: 04

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



23వ పేజీలో..

## ఫోకస్ టీవీ, నేటి ఫోకస్ న్యూస్

# ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మందనములు పొందు తున్న నేటి ఫోకస్ దినపత్రిక,ఫోకస్ టీవీ 2024 క్యాలెండర్ ఉగాదిని పురస్కరించుకుని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఉగాది తెలుగు క్యాలెండరును ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి అక్షరం ప్రజల పక్షం మిగతా 2లో..

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం



## కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్

# నామినేషన్ దాఖలు

- రెండవ రోజు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

పార్లమెంట్ స్థానానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ బానోత్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్, ఇల్లందు మిగతా 2లో..



## బీఎస్పీ అభ్యర్థి పంజా కల్పన

# నామినేషన్ దాఖలు

- వరంగల్ ఎన్నికల అధికారికి నామినేషన్ సెట్లు అందజేత

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అనుమతితో తొర్రూరు పట్టణానికి చెందిన బిఎస్పీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి పంజా కల్పన శుక్రవారం ఎన్నికల అధికారి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు నామినేషన్ సెట్‌లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పంజా కల్పన వృత్తి రీత్యా మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 20, ఏప్రిల్ 2024



# కాంగ్రెస్‌లో పలువురి చేరిక

- కంటోన్మెంట్‌లో శ్రీ గణేష్ ముమ్మర ప్రచారం
- కంటోన్మెంట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ నారాయణ్ శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి, బాపూజీ నగర్, 150 డివిజన్ వడ్డెర బస్తి, లోయ నగర్‌లో ఎన్నికల ముమ్మర ప్రచారని నిర్వహిస్తున్నారు. ఇంటింటికి పాదయాత్రగా వెళ్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపిస్తే కంటోన్మెంట్లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం కలుగుతుందన్నారు.

**వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు..**

నియోజకవర్గంలోని రెండో వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో శ్రీ గణేష్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. శ్రీ గణేష్ గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన పలువురు నేతలు తెలిపారు. కంటోన్మెంట్ అభివృద్ధి జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ పాదయాత్ర లో నియోజవర్గ కాంగ్రెస్ ముఖ్య నేతలు కరణ్ సింగ్, బద్రీనాథ్ యాదవ్, జాజుల క్రాంతి, పవన్, సీనియర్ నాయకురాలు ధనలక్ష్మి, నాగేష్ యాదవ్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలను కలిసిన తొర్రూర్ కాంగ్రెస్ శ్రేణులు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:**

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో జన జాతర సభ శుక్రవారం మహబూబాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ లను తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకట్ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్‌లు జన జాతర సభకు హాజరైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ లను వారు శాలువాతో సన్మానించారు.







# ఫోకస్ టీవీ, నేటి ఫోకస్ న్యూస్ ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

నినాదంతో ఫోకస్ టీవీ,నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకను వినిపిస్తుందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ముమ్ముందు ప్రజలకు ఎంతో చేరువగా కావాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు... ఈ కార్యక్రమంలో ఫోకస్ టీవీ, నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక చైర్మన్, చీఫ్ ఎడిటర్ మాంకాలి తరుణ్ తొర్రూర్ విలేకరులు గంగరపు



మధు, యశ్వంత్, గోవర్ధన్, ఉమేష్ తొర్రూర్ మండలం, టౌన్ అధ్యక్షులు సుంచు సంతోష్,సోమా రాజశేఖర్, పార్టీ నాయకులు మహంకాళి అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ అభ్యర్థి పంజా కల్పన నామినేషన్ దాఖలు

(మొదటిపేజీ తరువాయి..)

ఉపాధ్యయురాలే కాకుండా సేవ రంగాన్ని ఎంచుకొని ఎంతో భవిష్యత్ ఉన్న ఉపాధ్యాయ వృత్తిని వదులుకో ని బి ఆర్ఎస్ పార్టీలో చేరి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్‌గా పనిచేసి ఎంతోమంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ కల్పన చేయించి ప్రతిభావంతురాలుగా, మంచి సేవా దృక్పథం ఉన్న నాయకురాలిగా నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందడంలో విజయం సాధించింది. ఇటీవల మారుతున్న సమీకరణల నేపథ్యంలో బి ఆర్ఎస్ పార్టీని వీడి వారు ఇటీవలే బి.ఎస్.పి పార్టీలో చేరడం జరిగింది. గత ఆరు నెలల నుండి ఏడు నియోజకవర్గాలలో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రచారం చేస్తున్న విషయం అందరికీ విధితమే, ఈ నేపథ్యం లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పంజా కల్పనను బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మహిళా ద నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాం నాయక్ నామినేషన్ దాఖలు

(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డి లతో కలసి నామినేషన్ వేశారు. ములుగు నియోజకవర్గం, మదనపల్లి గ్రామానికి చెందిన బలరాం నాయక్ మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బలరాం నాయక్ తో పాటు పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ సెట్ నామినేషన్ ను, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం ,ముదిగొండ గ్రామానికి చెందిన జాటోత్ రఘు నాయక్ సెట్ నామినేషన్ ను, నర్సంపేట నియోజకవర్గం, ఇటుకాలపల్లి గ్రామం, ఏనుగుల తండా కు చెందిన స్వతంత్ర అభ్యర్థి బోడ అనిల్ నాయక్ సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ రోజు మొత్తంగా 4 నామినేషన్లు దాఖలు కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండురోజులకు గాను 5 నామినేషన్లకు గాను 6 సెట్ల పత్రాలు దాఖలు అయినాయి. ఈ నామినేషన్ ప్రక్రియలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ, ఎం.డేవిడ్, ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎం.ఆర్.ఓ లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత, సునీల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.








# రంగవల్లులతో ఓటు హక్కుపై అవగాహన





ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు మే 13న ఓటు వేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో మహిళలు రంగవల్లులతో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఓటరు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. స్వీప్ యాక్టివిటీ (ఓటరు అవగాహన కార్యక్రమం) లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ (రంగోలి) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలకు జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి



ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటీ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను కలెక్టర్ అభినందించారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి బాయి, అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పుడు మాటలు వింటూ పార్టీకి నష్టం కలిగించకండి

ఎమ్మెల్యే మేఘారెడ్డికి విజ్ఞప్తి చేసిన డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: చెప్పుడు మాటలు వింటూ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించవద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగులో జిల్లా అధ్యక్షుడిగా కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా ఎవరో చెప్పే మాటలు విని పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆయన ఓ వీడియో సందేశంలో ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఇటీవల వనపర్తి మునిసిపాలిటీ పాలకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని కాకుండా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన వారికి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కట్టబెట్టి తప్పిదం చేశారన్నారు. 40, 50 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎంతోమంది పనిచేస్తుంటే వారిని కాదని ఆయారాం, గయా రామ్ లకు ప్రాధాన్యం కల్పిస్తూ అసలైన వారి ఆత్మాభిమానాలు దెబ్బ తినే విధంగా చేస్తుండడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఏ కార్యక్రమం చేయాల్సి వస్తే మొదట జిల్లా అధ్యక్షుడిగా తనకు సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కనీసం ఆ గౌరవం లేకుండా తనను ఎమ్మెల్యే అగౌరవపరుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీలోకి చేరికలు చేసుకోవాల్సి వస్తే ఎమ్మెల్యే తో పాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిలు కలిసి మాట్లాడుకుని పరస్పర సమన్వయంతో చేరికలు చేసుకోవాలని వారి మధ్య వైరం పెట్టుకుని నాయకులను కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుండడం తగదన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం వ్యూహరచనతో ముందుకు వెళ్తుంటే వనపర్తి లో మాత్రం ఎవరికి తోచిన విధంగా వారు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే మెగా రెడ్డి పార్టీ లైన్లో పనిచేస్తూ అందరికీ సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# పునరావాస గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతాను



బండరావిపాకులలో గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: పునరావాస గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ పెడతానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రేవల్లి మండలం బండరావిపాకుల పునరావాస గ్రామంలో పలువురు శుక్రవారం నూతన గృహప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని పునరావాస బాధితులతో కలిసి ముచ్చటించారు. రిజర్వాయర్లలో భాగంగా తమ భూములు, ఇండ్లు సర్వం కోల్పోయి నూతనంగా ఏర్పాటు చేసుకునే పునరావాస కాలనీలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుందని అందులో భాగంగానే తాను కూడా తన శక్తి మేరకు పునరావాస గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆస్తులు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బాలస్వామి రాజాపురం నరసింహ రామ్ రెడ్డి శివయ్య రమేష్ ల గృహప్రవేశాలకు వెళ్లి వారిని అభినందించారు. కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, నాయకులు సత్యశీలా రెడ్డి సుల్తాన్ సురేష్ గౌడ్ రాజు బాల్ రెడ్డి తిరుపతయ్య సురేందర్ లింగస్వామి శేఖర్ హోటల్ మల్లేష్ దెబ్బ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెనల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మండలంలోని మామిడి మాడ, సల్కలాపురం మధ్యలో రెండు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నా మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. చేపట్టిన నిర్మాణాలు వేసవి పూర్తయ్యేనాటికి పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిచరణ్ రెడ్డి వెంకట్రావు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి జైపాల్ యాదవ్ గువ్వల బాలరాజు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అభిలాష్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలుకు చెల్లించే రుసుమును అక్కడికి వచ్చిన కార్యకర్తలు రూపాయి రూపాయి పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించే రుసుము అందించారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యే లక్ష్యం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తొర్రూర్ డిపో మేనేజర్





**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 19:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని తొర్రూర్ డిపోలో డిపో మేనేజర్ శ్రీమతి వి పద్మావతి శుక్రవారం లక్ష్యే లక్ష్యం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ డీలక్స్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణికులను 100% ఓర్ తో సర్వీస్ చేసి ప్రతిరోజు ఒక లక్ష అదనంగా తీసుకురావాలని సిబ్బందిని కోరారు. అంతేకాకుండా బిఓసీ, బస్సు పాస్ ల ద్వారా ఆదాయం పెంచాలని, అందరూ కష్టపడి లక్ష్యే లక్ష్యం చాలెంజ్ ప్రోగ్రాంను విజయవంతం చేసి ఆర్టీసీని లాభాల బాటలో పయనించేందుకు ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చేలా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఐ రజిత, ఎం ఎఫ్ విజయకుమార్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ, కండక్టర్స్ డ్రైవర్స్, గ్యారేజ్ సిబ్బంది, సూపర్వైజర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నివాళులర్పించిన రాచకొండ సిపి డాక్టర్ తరుణ్ జోషి



**నేటి ఫోకస్ న్యూస్, సరూర్ నగర్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన సరూర్‌నగర్ మహిళా పీఎస్ కానిస్టేబుల్ పి.ధనుంజయ, పీసీ-4114 మృతదేహానికి సీపీ రాచకొండ డాక్టర్ తరుణ్ జోషి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన సదరు కానిస్టేబుల్ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.,70,000/- అందించారు ప్రవీణ్ కుమార్, ఐపిఎస్, డీసీపీ ఎల్ బి నగర్, కృష్ణయ్య, ఏసిపి ఎల్ బి నగర్, సురేఖ, ఇన్స్పెక్టర్ సరూర్‌నగర్ మహిళా పీఎస్, సిహెచ్. భద్రారెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు బ్యాచ్‌మేట్స్ పాల్గొన్నారు.

## పాలన గాలికి వదిలేసి పెట్రోల్ సీసలతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు

### ఇంటింటి ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ విమర్శ



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి పెట్రోల్ సీసాలతో తిరుగుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ విమర్శించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసం వనపర్తి మండలం చిమనగుంటపల్లిలో బిజెపి నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ప్రజల ఆకాంక్షల మేరకు పాలన చేయకుండా అధికార పార్టీలోనే రెండు గ్రూపులుగా విడిపోయి ఒకరిపై నొకరు విమర్శలు చేసుకుంటూ అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. వనపర్తిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కి మధ్య వర్గ పోరు నడుస్తోందని ఆరోపించారు. వారిద్దరి మధ్య అభివృద్ధి ముందుకు సాగకపోవడంతో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులను చేర్చుకోవడంపైనే ధ్యాస పెట్టారని విమర్శించారు. అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన తర్వాత రాజీవ్ చౌరస్తా వేదికగా నవంబర్ 30 లోపు వరకు కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట తప్పుతున్నారని తెలిపారు. ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని నా విజయానికి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుంటానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే మెగా రెడ్డి మూడు నెలల్లోనే మాట మార్చి గతంలో తనతో పాటు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులను చేర్చుకోవడాన్ని నిజంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పట్ల ఎమ్మెల్యే చిత్తశుద్ధి నిబద్ధతను గమనించాలని సూచించారు. చిన్నారెడ్డి చేరికలను ప్రోత్సహించే క్రమంలో పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో పరస్పర దాడులు చేసుకున్న విషయాన్ని మరచిపోరాదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, నాయకులు వాకిటి సుదర్శన్ చిన్నయ్య యాదవ్ కేశవాచారి జైపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మేడముని కుమార్ కరుణాకర్ కుమార్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి సాయన్న లాగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తా





### బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర

### బోయిన్ పల్లిలో ఎన్నికల ప్రచారానికి అద్భుతమైన స్పందన

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు తొలగించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, తన తండ్రి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న లాగా ప్రజాసేవ చేసుకునే భాగ్యం కలిగించాలని, కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోయిన్ పల్లిలోని కంసరి బజార్, పెద్దతోకట్ట, ఆర్య సమాజ్ ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించారు. తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మరోసారి కంటోన్మెంట్ లు టిఆర్ఎస్ జండా ఎగిరే విధంగా తనకు భారీ మెజారిటీతో ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, మహిళా అధ్యక్షురాలు పద్మ ,అంబికా, సబితా, జయ, భాగ్యమ్మ, సౌజన్య, బాలరాజు, బంగారురాజు థామోస్, రాజు, చందు తో పాటు మహిళలు అధికంగా పాల్గొన్నారు.

## అడ్డగట్ల లక్ష్మమ్మ నారాయణ జ్ఞాపకార్థంగా మైసమ్మ మందిర ముఖద్వారం నిర్మాణం





**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ (ప్రతినిధి ) బామిని రఘుపతి సంగారెడ్డి జిల్లా :** సదాశివపేటలోని బంగారు మైసమ్మ మందిర ముఖద్వారం కీర్తిశేషులు అడ్డగట్ల లక్ష్మమ్మ నారాయణ జ్ఞాపకార్థంగా వారి కుమారులు అడగట్ల వెంకటేశం మరియు బ్రదర్స్ తమ సొంత ఖర్చులతో ముఖద్వారంను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా hatkari పేట పద్మశాలి సమాజం సంఘం అధ్యక్షులు అడగట్ల మనోహర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అడ్డ గట్ల వెంకటేశం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు అంబటి విశ్వనాథం పాసికంటి మల్లేశం ఎన్నెం మల్లేశం కోట రవీందర్ రాపోలు దత్తాత్రి శ్రీనివాస్ గంజి వెంకటేశం బంగారు మైసమ్మ మందిరం ఆలయ కమిటీ సభ్యులు, నాగేశ్ పంతులు అర్చక బృందం, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం భక్తులకు అడ్డగట్ల వెంకటేశం అడ్డగట్ల మనోహర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.